# రైతులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీగా యూరియా పంపిణీ చేయాలి

## వెంటనే అదనపు యూరియా అమ్మకాల కేంద్రాలను సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

విశ్వంభర, మహబూబాబాద్: జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా యూరియా పంపిణీ కార్యక్రమాలు కొనసాగించాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అదనపు యూరియా అమ్మకాల కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు వెంటనే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు, మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేనందున పకడ్బందీగా రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ కార్యక్రమాలను కొనసాగించాలని, ప్రభుత్వ,ప్రైవేటు కొనుగోళ్ల కేంద్రాలలో నిత్యం స్టాకును తనిఖీ చేస్తూ రైతుల అవసరాలకు అనుగుణంగా ముందస్తుగా సమాచారం అందించి యూరియాను సరఫరా చేయాలని అన్నారు,జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు, ఓడిఎస్సి, హెచ్వైడి సొసైటీ,ప్రైవేటు రిటైల్ సెంటర్స్ ద్వారా కూడా రైతులకు యూరియా అందుబాటులో ఉన్నందున అందుకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే అన్ని కేంద్రాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందని ప్రత్యేక అధికారులు వ్యవసాయ శాఖ రెవెన్యూ పోలీస్ సహకార శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం జరిగిందన్నారు, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్మాట్లాడుతూ యూరియా పంపిణీలో పోలీస్ యంత్రాంగం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతుందని, కొనుగోళ్ల కేంద్రాల వద్దకు సూచించబడిన



యూరియా పంపిణీ చేయబడే రైతులను మాత్రమే వరుస క్రమంలో పంపే విధంగా ముందస్తు సమాచారం అందించాలని, తద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా అమ్మకాలు కొనసాగుతాయని అన్నారు,కేంద్రాల వద్ద పక్కాగా క్యూ లైన్ లను, టెంట్లు, త్రాగునీరు, చైర్స్ ఏర్పాటు చేయాలని,అన్ని శాఖల సమన్వయంతో యూరియా పంపిణీ చేయాలని, యూరియా కృత్రిమ కొరత తప్పుడు ప్రచారాలు సృష్టించవద్దని తెలిపారుఈ సమావేశంలో తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డీఎస్పీ తిరుపతిరావు, ఏడీఏలు శ్రీనివాసరావు ,మురళి, విజయ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర

విశ్వంభర, శేరిలింగంపల్లి:



శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారానగర్‌లో పలు ప్రజా సమస్యలు అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జిహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్ల పనులు, పారిశుద్ధ్యం, త్రాగునీటి క్లోరినేషన్, దోమల నివారణ, విద్యుత్ సమస్యలపై సమీక్ష చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.అనంతరం నలగండ్ల వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి పనులను పర్యవేక్షించి, శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ విభాగాల అధికారులు, పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశ్వంభర, జాజిరెడ్డిగూడెం:



అనారోగ్యంతో అకాల మరణం చెందిన చిరకాల స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి స్నేహం అనే మాటకు సజీవ నిర్వచనాన్ని అందించారు బాల్య మిత్రులు.వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కుంచమర్తి గ్రామానికి చెందిన అల్లుబెల్లి జాన్ రెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు. దీంతో 1994-95 విద్యా సంవత్సరంలో 10వతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి మిత్రులు స్పందించి మంగళవారం జాన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి తమ మిత్రబృందం తరపున రూ. 15వేల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. స్నేహితుని కుటుంబానికి ఆపద కాలంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెసర సైదిరెడ్డి,పూర సంపత్ కుమార్,బరికె శ్రీనివాస్,దావుల మల్లికార్జున్,బింగి వెంకన్న,ఖమ్మంపాటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

విశ్వంబర, త్రిపురారం:



త్రిపురారంమండలకేంద్రంలోనిబొర్రాయిపాలెంలి గ్రామందంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని స్థానిక ఎస్సై కైకూరి నరేష్ దేవాలయాన్ని సందర్శించారు. వారికి దేవాలయ చైర్మన్ బిట్టు వసంత రవికుమార్ ఉత్తర ద్వారం వద్ద ఘన స్వాగతంపలికి దేవాలయంలోకి ఆహ్వానించారు.దేవాలయ ప్రధాన అర్చకులు సంజయ్ త్రిపాఠి కుంకుమ ధరింపచేసి, ప్రదక్షణ కారమార్గంలో ఆలయ అంతర్భాగానికిఆహ్వానించారు. గణపతి పూజ, అర్చన ,మహా మంగళహారతి ,మంత్ర పుష్పాలతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి లిల్లీ పూల దండ ధరింపచేసి,వేదమంత్రోచరణలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వదించారు. అర్చకులు అందించిన స్వామి వారితీర్థప్రసాదాలు స్వీకరించారు. 30 నిమిషాల పాటు వేంకటేశ్వర స్వామి సేవలో గడిపారు. వారికి దేవాలయ చైర్మన్లిబిట్టువసంత,రవికుమార్లి స్వామి వారి శేష వస్త్రాలు అందించారు, ఈకార్యక్రమంలో దేవాలయ డైరెక్టర్ కాంత రెడ్డి, సా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పూల నారాయణ,మాదవెంకటేశ్వర్లు, ఇండ్ల ఏడుకొండలు, మొండి కత్తిగురవయ్య,చందునాయక్, మల్లికంటిసైదయ్య, అనుముల గిరి, రాము నాయక్, భక్తులు పాల్గొన్నారు.

## అదనపు సొలిసిటర్ జనరల్ సన్మానం

విశ్వంభర,ఆమనగల్లు:



సుప్రీంకోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్ (ఏ ఎసీ)గా నియవింతు లైన సీనియర్ న్యాయవాది, రాజ్యసభమాజీ సభ్యుడు, టీడీపీ సీనియర్ నేత కనకమే డల రవీంద్ర కుమార్ ను మంగళవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి అండే కార్ యాదిలాల్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు కలసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. తెలుగు రాష్ట్రాల నుంచి సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం రవీంద్ర కుమార్ కు అవకాశం కల్పించడం గొప్ప విషయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ సభ్యులు, న్యాయవాదులు జమీల్ అహ్మద్, జగన్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, శిరీష్, విజయ్ కుమార్ గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు అర్థం నరసింహ, కండె సత్యనారాయణ ఉన్నారు.


## ఆదర్శ పాఠశాలలో షూ పంపిణీ

విశ్వంభర, గుండాల:




మంగళవారం గుండాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు నల్లగొండ - ఖమ్మం - వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు షూ పంపిణీ చేయడం జరిగింది. తన కూతురి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలేరు నియోజక వర్గంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణీ చేయడం జరిగింది అందులో భాగంగా మంగళవారం గుండాల ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులు లక్ష్యసాధన కోసం సరైన క్రమశిక్షణతో ,నిరంతర కృషితో, ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి చేరాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాము, ఎంఈఓ అగ్గి రాములు, కె జి బి వి ప్రిన్సిపల్ విజయ లక్ష్మి ఉప సర్పంచ్ పందుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రజిత మరియు పాఠశాల ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి



**విశ్వంభర, కడ్తాల్:** ప్రస్తుత సమాజంలో మానవులుగా జన్మించిన ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని సర్పంచ్ బొప్పిడి గోపాల్ సూచించారు. మంగళవారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మనిషికి మనశ్శాంతి కలిగి సమస్యలు దూరమవుతాయన్నారు. భక్తి భావంతో పూజలు, యజ్ఞాలు చేయడం వల్లనే ప్రశాంత వాతావరణం నెలకొంటుందన్నారు. కులమతాలకు అతీతంగా భక్తిభావంతో మెలగాలన్నారు.. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి, బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, మాజీ ఎంపిటిసిలు యాదయ్య, రంగయ్య, వసంత, నాయకులు లింగం, రామచంద్ర జి, బీరప్ప, చెన్నయ్య, సంతోష్, శేఖర్, యాదగిరి, శ్రీనివాస్, సాయికుమార్, వేణుమాధవ్, బ్రహ్మానందం, అర్చకులు రామచంద్ర రావు, మురళీధర్ రావు, తదితరులున్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

విశ్వంభర, కల్వల:

కేసముద్రం మండలం కలవల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 6 తరగతి నుండి పదవ తరగతి వరకు కంటి పరీక్షలు ప్రధాన ఉపాధ్యాయులు బండారి నరేందర్ ఆధ్వర్యంలో, కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు చిన్నచిన్న సమస్యలను గుర్తించి కంటి అద్దాలు అవసరం ఉన్న విద్యార్థులకు అందజేస్తామని డాక్టర్ శివరాం,తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త పూజారి పద్మ హేమలత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి



**విశ్వంభర,పెద్ద శంకరంపేట్:** ఉపాధ్యాయులు విధి నిర్వహణలో చేసిన సేవలు ఎంతగానో గుర్తింపునిస్తాయని పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమంగళ ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసిన అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. అనంతరం మండల విద్యాధికారి ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఉద్యోగ విరమణ పొందిన సుమంగలను పూలమాలలు సార్ వాళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ రావు గౌరవ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు ఆశయ్య పేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపి ప్రసన్నకుమార్ సంతోష్ కుమార్ రాములు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



**విశ్వంభర, మర్పల్లి :** గ్రామస్తులు అందరి సహకారంతోనే బాల్యవివాహాలతో పాటు బాల కార్మికుల నిర్మూలన సాధ్యమవుతుందని మర్పల్లి ఎస్సై అబ్దుల్ రాహుఫ్ సిరిపురం హాస్టల్ సంక్షేమ అధికారి తుల్జారాం గౌడ్ పేర్కొన్నారు. బాల్య వివాహాలు నిర్మూలనకు గ్రామస్తులందరూ సహకరించాలని పేర్కొన్నారు. మంగళవారం మర్పల్లి మండలం లోని తుమ్మలపల్లి గ్రామంలో సర్పంచ్ కె రాజు అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె రాజు మాట్లాడుతూ గ్రామస్తులందరూ కలిసి మెలిసి ఉంటామని కులమతాలకు అతీతంగా అందరిని ప్రేమ భావాలతో కలిసి మెలిసి ఉండాలి అన్నారు. మర్పల్లి మండలం జి పి ఆర్ ఓ అనిల్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన మహిళలకు వివాహాలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ చట్టం వాళ్ళవి వివాహాల నిరోధక చట్టం వంటి వాటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని వారు అన్నారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి సుజాత ఉపసర్పంచ్ సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు



**విశ్వంభర,పెద్ద శంకరంపేట:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా పెద్ద శంకరంపేట మండలంలోని పలు ఆలయాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వదహించుకున్నారు పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం బిఠలేశ్వర ఆలయం వేణుగోపాలస్వామిఆలయంరామాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం ద్వారా భక్తులు వెళ్లి స్వామి వా రిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు దీంతో పాటుగా పలు గ్రామాలలోని ఆలయాల్లో కూడా భక్తులు ఉదయం నుండి ఆలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ఆయా దేవుళ్లను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు వైష్ణవ సాంప్రదాయ ఆలయాలైన వేణుగోపాలస్వామి గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో అలాగే నూతనంగా పునర్నిర్మించిన రామాలయంలో ఉత్తర ద్వారాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సామ్యూల్ వారి దర్శనానికి భక్తులకు అవకాశం కల్పించారు ఉదయం ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన బ్రాహ్మణోత్తములు వైకుంఠ ఏకాదశి పండుగ పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు రామాలయంలో ఆలయ ధర్మకర్త మంగ్లీ అధ్యక్షులు బుజ్జరి కనకరాజ్ వెంకటేశ్వర ఆలయంలో ధర్మకర్త మండలి సభ్యులు విగ్రహం శ్రీనివాస్ గౌడ్ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు మురళి పంతులు స్వామివారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాటు చేయడమే గాక భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతులను కల్పించారు.

## తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్సీ

విశ్వంభర, సంగారెడ్డి:



వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి, కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొన్నారు. టీటీడి అధికారులు ఎమ్మెల్సీ దంపతులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ధర్మన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించి, ఆలయ అధికారుల నుంచి శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## రాష్ట్ర స్థాయిలో జక్కాపూర్ విద్యార్థిని ప్రతిభ

విశ్వంభర,సిద్దిపేట:




తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం నారాయణరావుపేట మండలం ఇబ్రహీంనగర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్షలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జక్కాపూర్ పదో తరగతి విద్యార్థిని బోయిని నందిని 3వ ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయి పోటీకి ఎన్నికయింది. 50మార్కులకు గాను 46సాధించి రాష్ట్రస్థాయిలో సత్తా చాటింది. ఈనెల 4వ తేదీన గజ్వేల్ వేదికగా జరగనున్న రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షలో జిల్లా నుంచి పాల్గొననుంది.దీంతోపాటు కారంకంటి రోహిత్ 4వ ర్యాంకు, సిరిసిల్ల జస్వంత్ 6వ ర్యాంకు సాధించి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షలో మొత్తం 10ర్యాంకుల్లో మూడు ర్యాంకులు కైవసం చేసుకుని జక్కాపూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొమ్మూరి పద్మ, గణిత ఉపాధ్యాయులు పాతూరి తిరుపతి రెడ్డి, మట్ట మల్లా రెడ్డి, యువ పారిశ్రామికవేత్త వంగా రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

**విశ్వంభర,నెల్లికుదురు:** మండలం నైనాల గ్రామం లో సర్పంచి యాసం సంధ్యా రమేష్ మంగళవారం కల్యాణ లక్ష్మి చెక్కులను నలుగురు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు యాసం వెంకటేశ్వర్లు,ఆకుల వెంకటేష్,బొడ్డు విజయకుమార్, ఏర్పుల శృతి సరేష్, సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్,ఆవుల సాయిమల్లు, పంచాయతీ కార్యదర్శి అశోక్, జిపిఓ మురళి,కారోబార్ యకాలు, లబ్ధిదారులు సిబ్బంది వెంకటమ్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబాన్ని అండగా నిలిచిన స్నేహితులు

విశ్వంభర,త్రిపురారం:



త్రిపురారం మండలం లోక్యతండ నివాసి నేనావత్ వెంకటేశ్వర్లు నాయక్ గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో ఆకాల మరణం చెందినారు. తమతోపాటు అవంతిపురం గురుకుల పాఠశాలలో చదువుకున్న తోటి విద్యార్థి నేనావత్ వెంకటేశ్వర్లు నాయక్ గారి కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆసరాగా నిలిచి విద్యార్థులు 42000/- రూపాయలు స్థానిక సర్పంచ్ జ్యోతి కాంతారావు నాయక్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. స్నేహితుని కుటుంబానికి ఆదుకున్న పూర్వ విద్యార్థులు మోహన్ బాబు, రమేష్, సీతారాం, నాగేందర్, సైదా ,కోర్ర చక్రవర్తి, దేవ్ సింగ్ లకు ఆ కుటుంబ సభ్యులు చేతులెత్తి నమస్కరించారుసర్పంచ్ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్ అనేది మీరు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోలేని గొప్ప కార్యక్రమం అని అన్నారు.

## తెలంగాణ రాష్ట్రం సుభిక్షం గా ఉండాలి

విశ్వంభర,ఇనుగుర్తి:

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని టిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని సుబ్రహ్మణ్య స్వామిని వేడుకున్నారు.రవిచంద్ర తన కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరు జిల్లా తిరుత్తణిలో కొండపై కొలువైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ని మంగళవారం ఉత్తర ద్వార (వైకుంఠ ద్వారం)దర్శనం చేసుకున్నారు.వద్దిరాజు కిషన్-శశిరేఖ,దేవేందర్ -ఇందిర, రవిచంద్ర -విజయలక్ష్మీ,వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి,శీలం సత్యనారాయణ-లక్ష్మీ,డా. జే.ఏన్. వెంకట్-సునీత,వద్దిరాజు శ్రీనివాస్ -శిల్ప,బోరిగం విజయ్-మాధవి,డా.గంగుల గంగాభవాని, రౌతుకనకయ్య-సుధారాణి,వెంకటేశ్వర్లు-వసంతలక్ష్మీ,బోరిగం స్వరూపారాణి, వద్దిరాజు ప్రీతమ్, నందన్, సుశ్రుత్,సాన్విత్,గంగుల సనవ్, సౌరవ్ తదితరులు స్వామివారిని దర్శించుకున్న న్నారు.

## ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**విశ్వంభర,కుల్కచర్ల:** మండల కేంద్రం మార్కెట్ యార్డులో రూ.5లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్‌కు వచ్చే రైతులు,కార్మికులకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులో ఉండటం ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మొగులయ్య, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్, అధికారులు, పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**విశ్వంభర, పరిగి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఉమా రెడ్డి దంపతులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వాదనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామివారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు పరిగి నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, ఆలయ కమిటీ సభ్యులు ఎర్రగడ్డ పల్లి గోపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గానేమోని శ్రీనివాస్, శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుని మృతి

**విశ్వంభర,నెల్లికుదురు:** గడ్డి మందు తాగి యువకుడు కన్నుమూసిన ఘటన నెల్లికుదురు మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మేచరాజు పల్లి గ్రామ కొత్త తండాకు చెందిన రమావతు రాకేష్(19) తన అవసరాల కోసం తండ్రి సంతోష్ ను ఈనెల 28న,రూ.1 లక్ష అడిగాడు. రేపు ఇస్తాను లే అన్నందుకు క్షణికావేశానికి గురై అదే రోజు పొలం వద్ద ఉన్న గడ్డి మందు తాగాడు. దీంతో 108 వాహనంలో చికిత్స కోసం వరంగల్ కు తరలించారు.ట్రీట్మెంట్ పొందుతూ ఈనెల 29 రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు రాకేష్ తండ్రి సంతోష్ ఫిర్యాదు తో ఎఫ్ఐఆర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.